3. తమ కాపు నన్ను c కాపాడcగ – నేను – త్తమ నిద్రc బొందితిc – దనివిc దీరc = కొమ రొప్ప మేల్కొన్నc గూలిన మృత్యు భ – యముబొంద నా డెంద – మందు నెల్లప్పుడు ॥సకల॥

4. రాతిరి సుఖనిద్ర జెందc – జేసి – రక్షింప నను నీకె – చెల్లు – ప్రాతస్తుతుల్ జేయc – బగలు – జూచు తెల్వి – ఖ్యాతముగా నాకుc – గలుగcజేసితివి ॥సకల॥

– విలియం డాసన్

## 45 ప్రాతఃకాల ప్రస్తుతి

రా – నాధనామక్రియ తా – ఆది

వేcడెద నాదగు వినతిని గైకొన – వే జగదీశ ప్రభో = నేcడు ప్రతిక్షణ మెడబాయక నా – తోడ నుండవె ప్రభో ॥వేcడెద॥

1. ప్రాతస్తవము [1]భవత్సన్నిధి స – ర్వంబున నగు నాదౌ = [2]చేతస్సున ధర్మాత్మను [3]సంస్థితి – జేయవె సత్కృపను ॥వేcడెద॥

2. నేc బాతకి నజ్ఞానుcడc ప్రభువా – నీవు కరుణజేయు = పా [4]పాచరణము నందున జిత్తము – బాపుము నాకెపుడు ॥వేcడెద॥

3. పాపముc గని భీతుcడనై [5]శంకా – పరత సతము నుండన్ = నా పై నుంచుము నీదగు సత్కరు – ణా దృష్టిని బ్రేమన్ ॥వేcడెద॥

4. నాదగు పాప భరం బంతయు నీ – మీcదనె యిడుచుందున్ = నీదు మహా కృప నుండి యొసంగుము – నిర్మల గతి నాకున్ ॥వేcడద॥

5. అవిరత మతి నిటు లతులిత గతి నీ – స్తుతి నుతు లొనరింతున్ = భవదంఘ్రులపై నాదగు భక్తిని – బ్రబలింపవే యేసు ॥వేcడద॥

– విలియం డాసన్

## 46 ఉదయారాధన

రా – ఫీల్ తా – రూపకము

ప్రభువా నిన్నారాధింపను జేరితిమి యుదయ శుభకాంతి ప్రభవింపcగా – దేవా నేcడు – శుభకాంతి విరజిమ్మcగా = విభవముగను ప్రభాకరముగను – విరియు నీ తేజంబెలర్పcగ – నభి దనంబులcగూడి భక్తిని యాత్మతో సత్యంబుతోడను ॥ప్రభువా॥

[1]సన్నిధి. [2]మనస్సు [3]ఉంచథె. [4]చేయుట. [5]శంకయందాసక్తి



1. ఇరులుం గమ్మిననుండి – యరుణోదయము దనుక – నరిగాపు నీవే కాదా – దేవా రాత్రి – యరిగాపు నీవేకాదా =విరివిగా మా హృదయసీమల – నెరసి యుండిన చీcకటులుcబో –దరిమి శాంతంబైన మనసుల – దయcబ్రసాదింపను భజింతుము ॥ప్రభువా॥

2. అనఘా నీ సాన్నిధ్య – మున నుండcగా మా దు – ర్మనసుల నరి కట్టుమో – దేవా మా దు – ర్మనసుల శుచి జేయుము = వినయ భయ భక్తులుcద లిర్పగ – వినుచు నీ వాక్యోపదేశము – లనిశమును ధ్యానింపనాత్మను – బనిచి తుదకుc బ్రసన్నమగుము ॥ప్రభువా॥

3. పనిపాటలలో మేమీ – దినము నీ కే మహిమ నొనcగూర్ప నడిపించుమో – దేవా నిన్నే – ఘన పరచన్నడిపించుము = తనువు శ్రమచేబడలినను మా – దారి దుర్గమమైన కనంబడ – వనటcజెందక నేది జేసినc – బ్రభువు కొఅకని చేయ నడుపుము ॥ప్రభువా॥

– మొలతాటి విద్యానందము

## 47 ప్రాతస్తవము

రా – పంతువరాళి (చాయ: ఇదుగో గొర్రెల కాపరి) తా – అట

లేచి స్తుతింపc బూనుcడి – లోకేశ్వరుని – లేచి స్తుతింపc బూనుcడి = లేచి స్తుతించెదము – చూచుచు మనలను – బ్రోచి ప్రేమతోc గరము – జాచి కాపాడు విభుని ॥లేచి॥

1. రాత్రి జాముల యందున – రంజిలcదన – నేత్రము తెరచినందున = మైత్రితో దేవ దయకు – పాత్రులమైతిమి – [1]శ్రోత్రముల కింపుసcబ – విత్ర గీతము పాడుచు ॥లేచి॥

2. నిదురcబోయిన వేళను – నిర్మలమైన – హృదయము మనకు నియ్యను = ముదముతో నిదురcబొంది – యుదయాన లేచితిమి – సదయుcడైన క్రీస్తు – పదముల దరిcజేర ॥లేచి॥

3. [2]నిగమ వేద్యుcడు మనలనుc – దనలోన నీ – పగలు కాపాడcబూనెను = దిగులు బొందక పనులు – తెగువతోc జరుపుకొనుచు – వగపుతో లేచి మ్రొక్కి – మిగుల శుద్ధాత్మనడిగి ॥లేచి॥

[1]చెవులు [2]వేదము నెరిగినవాడు.